## స్వీయచరిత్ర
### మరికొన్ని రచనలు

# దేశభక్త కొండ వెంకటప్పయ్య



సంస్కృతి గుంటూరు
సంగీత సాహిత్య నృత్య నాటక సంస్థ



స్వీయచరిత్ర

మరికొన్ని రచనలు

# దేశభక్త కొండ వెంకటప్పయ్య

సంపాదకుడు

మోదుగుల రవికృష్ణ

సంగీత సాహిత్య నృత్య నాటక సంస్థ

SWEEYACHARITRA, Marikonni Rachanalu

Author
'Desabhakta' KONDA VENKATAPPAYYA

Edited by
Modugula Ravi Krishna
094403 20580
ravimodugula@gmail.com

Publication No. 3

First Print by Samskruthi, Guntur
2016 February

Cover Painting
C.N. Row

Title Design
Setlem Chandra Mohan
9666188195

Copies : 1000

₹ 250/-

Sole Distributors
Navodaya Book House
Kachiguda, Hyderabad-500 027
Ph : 040-24652387

For Copies
Visalandhra Book House &
all other leading Book shops

D.T.P.
Vanga Chandrasekhar

Layout
Lakshmi Prasanna Graphics
2/5 Arundelpet, Guntur-2, Cell : 9866016690

Printed at
Sri Sri Printers
Vijayawada

# విషయసూచిక


| | | |
|---|---|---|
| ఎందుకు ఈ పుస్తకం ? | సజ్జారాజు బాలచందర్ | 5 |
| మనవిమాటలు | మోదుగుల రవికృష్ణ | 7 |


## ప్రథమభాగము


| | |
|---|---|
| ప్రస్తావన | 13 |
| జననము - దేశస్థితి | 15 |
| బాల్యము | 19 |
| విద్యాభ్యాసము | 22 |
| ఇంగ్లీషు చదువు | 25 |
| నాటకములు - వేషధారణ | 26 |
| మిషను పాఠశాల | 28 |
| మెట్రిక్యులేషను పరీక్ష | 32 |
| కుగ్లరు దొరసాని - క్రైస్తవ మతాభిమానము | 35 |
| ఎఫ్.ఏ. చదువు | 40 |
| చెన్న పట్టణము - సంగీత సాహితులు | 41 |
| శ్రీ వీరేశలింగము పంతులు | 47 |
| రంగయ్య సెట్టి - మిల్లరుదొర | 49 |
| పడవ ప్రయాణము | 52 |
| వివాహము | 54 |
| పట్నవాసము | 58 |
| కాంగ్రెసు - దివ్యజ్ఞానము | 63 |
| కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘము | 75 |
| బందరు న్యాయవాదులు | 77 |
| ఢిల్లీ దర్బారు | 83 |
| లాయరే ముద్దాయి ఆయెను | 91 |
| బందరు నుండి వీడ్కోలు | 96 |
| గుంటూరు నివాసము | 100 |
| స్వదేశోద్యమం | 103 |
| ఆంధ్రోద్యమ బీజములు | 107 |
| సొంత వ్యవహారములు | 110 |
| గుంటూరు మునిసిపాలిటీ | 113 |
| శారదా నికేతన సంకల్పం | 115 |
| పితృవియోగము | 117 |
| ప్రథమాంధ్రసభ | 122 |
| ఆంధ్రోద్యమ ప్రచారము | 128 |
| వృత్తి విసర్జనం | 135 |

## ద్వితీయ భాగము


| | |
|---|---|
| స్వరాజ్యోద్యమము | 141 |
| రౌలటు శాసనం | 141 |
| కడప | 144 |
| హెూమురూలు | 146 |
| శాసనసభా ప్రవేశం | 147 |
| గాంధీజీ అవతరణం | 155 |
| సబర్మతీ తపోవనం | 158 |
| పల్నాటి కథ | 159 |
| కారాబంధనము - విడుదల | 163 |
| శాసనసభా బహిష్కారము | 168 |
| వృత్తిత్యాగములు | 169 |
| బెజవాడ సభలు | 171 |
| మహాత్మునితో సంచారం | 173 |
| గృహకృత్యములు | 177 |
| రెండవకుమార్తెవివాహం | 181 |
| పన్నుల నిరాకరణము | 185 |
| పెదనందిపాటి భారతము | 188 |
| ఉద్యమవిరమణము | 193 |
| కారాగారవాసము | 196 |
| శారదానికేతనము | 199 |
| రోగితో సంచారం | 202 |
| కాంగ్రెసుపీఠాధిపత్యము | 204 |
| కాకినాడ కాంగ్రెసు | 208 |
| సుఖదుఃఖములు | 213 |
| లాభనష్టములు | 215 |
| ఉప్పుపంటలు | 217 |


### అనుబంధాలు


**అనుబంధం - 1** కొండ వెంకటప్పయ్య రచనలు

| | |
|---|---|
| స్త్రీలకు గావలసిన విద్య | 250 |
| ఆంధ్రోద్యమము | 255 |
| 38 వ దేశీయమహాజన సభ - కాకినాడ | 263 |
| భూమండలము | 273 |
| నేనెరిగిన గాంధీమహాత్ముడు | 284 |
| పద్యములు | 288 |

**అనుబంధం - 2**

'దేశభక్తుని' జీవితదృశ్యసంపుటి
- కె.వి. రమణారెడ్డి 291

# ఎందుకు ఈ పుస్తకం ?

**భా**రత స్వాతంత్ర్య సంగ్రామం ప్రపంచ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం. రెండు శతాబ్దాలలో సుదీర్ఘంగా సాగిన స్వరాజ్యోద్యమంలో ఎన్నెన్నో ఉపఉద్యమాలు తలెత్తాయి. ప్రతి ఒక్కటీ ప్రపంచాన్ని ఆశ్చర్యపరచిన చిరస్మరణీయ ఘటనే.

అందరికీ ఒప్పుదల అయినా కాకపోయినా భారతజాతి గాంధీజీ నాయకత్వాన నడిచింది. ఆయన కదలమంటే కదిలింది. 'ఖడేరావ్' అంటే ఆగింది. మహాత్ముని ప్రతి తలపోతకి తలవొగ్గింది. ఆయన ఒక్క సంవత్సరంలోగా స్వరాజ్యం వస్తుంది అంటే నమ్మింది. అవతార పురుషునిగా ఆరాధించింది.

మతం, కులం, భాష; ఇవి వందలాదిగా ఉండి ఎవరికి వారే యమునా తీరేగా ఉండవలసిన భారతజాతిని ఏకతాటిన నిలిపిన ఖ్యాతి నిస్సందేహంగా గాంధీజీదే. ఈ పనిలో ఆయనకు ఆసేతుశీతనగమూ ఉన్న మేరునగధీరులవంటి అనుచరగణం తోడ్పడింది. ఆంధ్ర రాష్ట్రంలోని అటువంటి వారిలో అగ్రగణ్యుడు కొండ వెంకటప్పయ్య. ఆంధ్రలో ప్రసిద్ధ నాయకగణం యింకా కన్ను తెరవకముందే గాంధీజీ అనుయాయి అయ్యారు వెంకటప్పయ్య. ఇంకా చెప్పాలంటే గాంధీజీ సిద్ధాంతాలు కొన్నింటిని – గాంధీజీ యింకా వాటిని ప్రచారంలోకి పెట్టకమునుపే ఆచరించి చూపినవాడు వెంకటప్పయ్య. కొండ వెంకటప్పయ్య వంటివారు ఎందరు గాంధీజీ పథాన నిలబడితే దేశం స్వాతంత్ర్యపథాన నడవగలిగిందో యిప్పటి యువత అర్థం చేసుకోవటం లేదు. స్వాతంత్ర్యం వచ్చిందంటే ఏదో పండు రాలి ఒళ్లో పడిందన్నట్లుగా వారి భావన ఉంది. ఎందరెందరో ధనమానప్రాణాలను – మానుషాన్ని పణంగా పెడితేనే యిప్పడు యిలా రొమ్ము విరుచుకు నిలబడుతున్నామని గుర్తుంచుకోవడం లేదు.

యువత నిజంగానే దేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను తెలిసికొని ఉన్నట్లయితే, ఆ సంపాదించుకొన్న స్వాతంత్ర్యం ఎంత విలువైనదో గ్రహించినట్లయితే మన దేశం పరిస్థితి యిప్పుడు యిలా ఉండేది కాదు. కచ్చితంగా మరింత మెరుగ్గా ఉండేది.

ఆంధ్రరాష్ట్రపు స్వతంత్ర్య సంగ్రామ యోధుల పేర్లు చెప్పమంటే "గాంధీ, నెహ్రూ, పటేల్, బోస్" అని గడగడా చెప్పినవారే మా పరిశీలనలో ఎక్కువ మంది ఉన్నారు. మరొక మారు

“ఆంధ్రరాష్ట్రపు ............... ” అని నొక్కి అడిగితే గుర్తు తెచ్చుకొని మరీ ఒకటి రెండు పేర్లు చెప్పే దయనీయ పరిస్థితి ఏర్పడి ఉంది. ఆ చెప్పే కొద్ది పేర్లలోనూ కొండ వెంకటప్పయ్య జాడ ఉండదు.

ఒక మహా నాయకుడి విజయం వెనుక ఎందరు ఉండి ఉంటారో తెలుసుకోవాలంటే కొండ వెంకటప్పయ్య జీవితం చదవాలి.

ఎందరు తమ ఆస్తిత్వాన్ని తగ్గించుకొంటే ఒక మహానాయకుడి ప్రభ జ్వాజ్వల్యమానంగా వెలుగుతుందో తెలుసుకోవాలంటే వెంకటప్పయ్య జీవితం చదవాలి.

తన వలన పైకొచ్చినవారే తనని తప్పుకోమని అడిగిస్తే, తను రూపుదిద్దిన వ్యవస్థల నుండి నాయకుడు ఎలా నిర్లిప్తంగా తప్పుకొంటాడో తెలుసుకోవాలంటే వెంకటప్పయ్య జీవితం చదవాలి.

వెంకటప్పయ్యది సంపూర్ణ జీవితం. ప్రజాసేవలో నిమగ్నమైన ధర్మదీక్షాయుత జీవనం. దేశసేవ ఆయన ఆదర్శం. గౌరవాలు, బిరుదులు ఏనాడూ ఆశించలేదు. దాపరిక మెఱుగని సత్య సంధత, మాయమర్మము లెఱుగని శీలం – ఆయన సొత్తు.

ఆంధ్రరాష్ట్రంలో స్వరాజ్య సమరసేనాని, ఆంధ్రరాష్ట్ర ఉద్యమ పితామహుడు – అప్పుడే మన విస్మృతికి గురి అవటం బాధాకరం. తన జాతిలోని వీరులను పూజించుకొని, స్మరించుకోని జాతికి అభ్యుదయం కల్ల.

ఏ సబ్జెక్టు చదివేవారైనా, ఏ రంగంలోనివారైనా దేశచరిత్ర, సాహిత్యం గురించి కొద్దిమేరకైనా అవగాహన కలిగివుండటం చాలా అవసరం.

అందుకే –

స్వాతంత్ర్యానికి పూర్వం ఆంధ్రలో చెలరేగిన ఉద్యమాలన్నింటిలోనూ శిఖరాగ్రస్థానం వహించిన కొండ వెంకటప్పయ్య కృషిని, ఆయన సార్థక జీవనాన్ని ఈ పుస్తకం ద్వారా ఆంధ్రలోకానికి పునఃస్మరణకు తేవటమే మా సంకల్పం.

**సజ్జారాజు బాలచందర్**

20-01-2016 వ్యవస్థాపకులు

గుంటూరు సంస్కృతి

# మనవి మాటలు

స్వరాజ్యసమరం మనలో జాతీయభావనను రెక్కొల్పింది. త్యాగాన్ని నేర్పింది. దేశం కోసం శ్రమదమాదులకు ఓర్వడం నేర్పింది. అణగతొక్కేవాడిని ద్వేషించడం కాదు; అణగతొక్కే స్వభావాన్ని ఎదిర్చిడం అవసరం అన్నది. మనలో మహానాయకులను ప్రభవింపచేసింది. సాధారణులలోని నాయకత్వ లక్షణాలను వెలికితీసింది. గడ్డిపోచను సేనుని చేసి నిలబెట్టింది.

ఆంధ్రప్రాంతంలో అలా అవిర్భవించిన నాయకులలో ధన్యుడు, మూర్ధన్యుడు, 'దేశభక్త' కొండ వెంకటప్పయ్య. ఆయన స్వీయ చరిత్ర యిది.

అతిమంచితనం, ఆత్మన్యూనతాభావం;
ఎదిరించవలసిన ప్రతిచోటా సర్దుకుపోవటం;
తనకంటె ఉద్ధతులైన అనుచరులు;
తనపైవారిమాట కాదనలేని బలహీనత;
తన నీడన ఎదిగినవారే తనను సహించలేకపోవటం;
అన్నింటికీ ముందుండి కడవరకు నడపలేక నడిమధ్యనే కాడి వదిలేయవలసిన పరిస్థితులు ఏర్పడటం; లేదా మరొకరు లాక్కొని పేరు కొట్టెయ్యడం;
తొలిఅడుగు తనదే అయినా తుదికంటా తోవ తొక్కనియ్యని అధినాయకత్వం;
ఒకవైపు భగవద్గీతాపఠనం;
మరోవైపు అసలు ఫాయిదాలు కట్టలేనివారి ఆస్తులను జమ చేసుకోవడం;
కూతుళ్లు, భార్య మరణశయ్యవంటి దుస్థితిలో ఉన్నా చూపు దేశంవైపే;
దేవునికి మారుగా చూసుకొనే ఉద్యమ రథసారథికి తానెంతో దగ్గరివాడనని అనుకొంటున్నా తనకన్నా "జూనియర్స్" మాటకి విలువ హెచ్చటం; పైపెచ్చు మందలింపు ఎదురవ్వటం;
అభిప్రాయభేదం ఏర్పడినప్పుడు అధినేత సహృదయత చూపకపోవడం;
కొన్ని విషయాలలో ఎంత ఆధునికుడో, ఆధునికులు ఆధునికం అనుకొనే భావాలలో అంత సనాతనుడు;

ఇన్ని వైరుధ్యాల కలనేత జీవితం గడిపిన నేత కొండ వెంకటప్పయ్య. చూడటానికి ఒకింత బలహీనంగా కనబడే యీ పెద్దమనిషి నిజానికి పిట్టపిడుగు వంటివాడు.

స్థూలంగా వెంకటప్పయ్య గొప్పతనం ఏమిటి?

త్రివిధ బహిష్కరణను (కళాశాలలు, ప్రభుత్వోద్యోగాలు, న్యాయస్థానాలను వదిలెయ్యటం)

గాంధీగారు ప్రకటించకముందే బంగారుబాతువంటి న్యాయవాద వృత్తిని స్వచ్ఛందంగా వదిలేశారు.

ఖాదీ ఉద్యమాన్ని భోగరాజు పట్టాభిసీతారామయ్య "హైజాక్" చేయకముందు ఆ ఉద్యమానికి ఆంధ్రదేశంలో అండాదండా కొండ వెంకటప్పయ్యగారే.

పెదనందిపాడు సహాయనిరాకరణోద్యమం పంతులుగారి పథకం. అధినాయకత్వం దీనిని అర్ధాంతరంగా ఆపివేయకపోతే దేశమంతా అనుసరించేంత ఆదర్శప్రాయంగా జరిగింది.

ముక్కుసూటిమనిషి. పెద్దల మెరమెచ్చుల కోసం ఉన్నదాన్ని దాచిపెట్టలేదు. లేనిది ఒప్పుకోలేదు. తాను ఒకపక్షంవాడైనా ఎదుటి పక్షంవైపు న్యాయం కనబడితే దానినే సమర్థించేతత్త్వం.

నిజాయితీ. తప్పో ఒప్పో చేసింది చెప్పటం.

ఇవి చాలవా వెంకటప్పయ్య గొప్పవాడనేందుకు?

వెంకటప్పయ్య స్వీయచరిత్ర చదువుతుంటే ఆయన రెండు ధ్యేయాలసాధన కొరకు తపించినట్లు తెలుస్తుంది. మొదటిది భారతదేశ స్వాతంత్ర్యం. స్వాతంత్ర్యోద్యమం నిరసనల స్థాయినుండి ఉద్యమరూపు తీసుకొంటున్నప్పటినుండి ఆయన ఉద్యమంలో క్రియాశీలకంగా ఉన్నారు. భరతజాతి స్వేచ్ఛను పొందటం కళ్లారా చూశారు.

రెండవది ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం. అదీ మద్రాసు పట్నం సహితంగా. కొండవారు జీవించి ఉండగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడలేదు. ఉన్నా ఆయన సంతోషించేవారు కాదేమో! మద్రాసు మనకు రాలేదుగా.

వెంకటప్పయ్య జీవితాన్ని శోధనగా చదివితే ఆయన నాయకత్వం వహించడానికి, ఆధిక్యత పొందడానికి ప్రాముఖ్యత వహించడానికి పెనగులాడినట్లు కనబడదు. తన అనుచరులను, నాయకులను చేసి వారికి తాను అనుచరుడయ్యారు. రాజకీయాలు స్వప్రయోజనానికి, స్వలాభానికి కాదు; మానవసేవకు, లోక కళ్యాణానికి సాధనం అని ఆయన గ్రహించినట్లు గ్రహించినవారు నాడే తక్కువ.

వెంకటప్పయ్య నాయకుడు ఎట్లయ్యారు?

కాటూరి వేంకటేశ్వరరావుగారి మాటలు గుర్తు చేస్తాను.

"పంతులుగారి ఆకారప్రజ్ఞాబల సంపద లంతచెప్పికో దగ్గవి కావు. విద్యలో వాచాలతలో వారిని మించిన తెలుగువారున్నారు. భోగరాజువారి ప్రజ్ఞాప్రకర్షగాని, టంగుటూరివారి సాహసరసికతగాని, కాశీనాథునివారి వితరణవీరముగాని కొండవారికి లేవు. అట్లయ్యు, వీటినన్నింటిని మించిన సత్యతత్పరత, ఆస్తిక్యము, వినయము, నిరంతరసేవాసక్తి, ఆత్మవితరణము – ఇవి దేశభక్తుని సమానులలో ఉత్తమశ్లోకు నొనర్చినవి".

ఈ మాటలు నిజం.... నిజం అని మనం యీ స్వీయచరిత్ర చదివితే అర్థం చేసుకోగలం.

కొండ వెంకటప్పయ్య స్వీయచరిత్రను తమ అంతిమ సంవత్సరాలలో స్వతంత్రం వచ్చాకే రాశారు. ఉప్పు సత్యాగ్రహం జరుగుతున్న సమయం వరకు అంటే 1932ల వరకు మాత్రమే తన జీవితగాథను గ్రంథస్థం చేయగలిగారు. దక్షిణభారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) వారు 1952 లో కొంత చరిత్రను మొదటి భాగంగా ప్రచురించారు. ఇందులో 1918 వరకు నడిచిన సంఘటనలు ఉన్నాయి. అక్కడినుండి 1932 వరకు జరిగిన గాథను రెండవ భాగంగా 1955లో ప్రచురించారు. రెండు భాగాలను కలిపి ఒకే సంపుటంగా 1966లో ప్రచురించారు. 1932 తరువాత వెంకటప్పయ్యగారి జీవిత విశేషాలను కలిపి మాదల వీరభద్రరావుగారు 'దేశభక్త'

జీవితచరిత్రను రచించారు. దీనిని 1966లో "దేశభక్త శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులు శతజయంత్యుత్సవ సంఘము, హైదరాబాదు" వారు ప్రచురించారు.

వెంకటప్పయ్య ఉద్యమంలో ఎంత యుద్ధవీరుడో నిర్మాణాత్మక కార్యక్రమంలో కూడా అంతటిదిట్ట. 1934లో, 1941లో, 1942లో, 1945లో, ఆరోగ్యం బాగాలేకున్నా జైలుకు వెళ్లకుండా ఆయనను ఆపలేకపోయారు. ఖద్దరులో కలీచేస్తున్నారని నేతగాండ్ర మనసు మార్చడానికి నిరశనవ్రతం పూనారు.

రాజకీయంగా వెంకటప్పయ్య ఎలాంటివారో, స్వాతంత్ర్యసంగ్రామంలో వారు పోషించిన పాత్ర ఎటువంటిదో ఈ గ్రంథం చదివి మీరే ఒక అంచనాకు వస్తారు.

అందుకని 'రచయిత' వెంకటప్పయ్య గురించి మాత్రమే నాలుగు మాటలు

వెంకటప్పయ్య రచనా వ్యాసంగం కేవలం స్వీయచరిత్రతో ఆగిపోలేదు. ఆయన చేసిన రచనలు, వాటి నేపథ్యాలు క్లుప్తంగా చెబుతాను.

వెంకటప్పయ్యగారికి పామిడి సుబ్బారావుశ్రేష్ఠిగారని ఒక స్నేహితుడు ఉన్నాడు. ఆయన బెంగుళూరులో ఉంటారు. చల్లని ప్రదేశమని విశ్రాంతికోసం ఆయన వద్దకు బెంగుళూరు వెళ్లారు వెంకటప్పయ్య. జ్వరం తగిలింది. తగ్గుతూన్న దశలో ఒకరోజు ఉదయం నిద్ర మేల్కొంటుండగా దివ్యమంగళసుందరవిగ్రహం ఒకటి పొడగట్టింది. ఆ మూర్తిని శ్రీ వేంకటేశ్వరస్వామిగా ఆయన మనసు భావించింది. భక్తిరసోద్రేకంతో "వేంకటేశ్వర నీ నామ వేదపఠన...... అంటూ ఒక గీతం ఉబికింది. నెమ్మదిగా 125 పద్యాలు రాసి ప్రథమ స్వాతంత్ర్యదినోత్సవాన్నే గ్రంథరూపంలో ప్రకటింపచేశారు. ఆ భక్తి పద్యగ్రంథం పేరు 'శ్రీ వేంకటేశ్వర సేవానందలహరి'. దీనిని పూర్తిగా దైవభక్తి శతకం అని కూడా అనలేము. అక్కడక్కడా భారతదేశ చరిత్ర, గాంధీ మహాత్ముని ప్రస్తుతి, రాజకీయ విశేషాలను కూడా వర్ణించారు.

చెప్పింది ఒక్క చాటుపద్యమే అయినా కవిగా నిలబడినవారున్నారు. వెంకటప్పయ్య కూడా ఒకసారి చాటుపద్యం చెప్పారు. కడప ప్రాంతంలో మహాసభలకు వెళ్లినప్పుడు, షికారుగా వ్యాహ్యాళికి వెళ్లి దోవతప్పి అడవిలో చిక్కుకొన్నారు. చీకటిపడింది. దాపునో, దవ్వునో పులిగాండ్రింపు వినబడింది. మొత్తానికి క్షేమంగా బస చేరుకొన్నారు. మరునాటి సభలో ఆ సంఘటనను ఆశువుగా పద్యంలో చెప్పారట. ఈ ఆశుపద్యం, పై భక్తిశతకంలోని కొన్ని పద్యాలు అనుబంధంలో వున్నాయి.

వెంకటప్పయ్యగారికి ఆధునిక విజ్ఞానంపై ఆసక్తి ఉంది. సైన్సుకు సంబంధించి విదేశీశాస్త్రవేత్తల రచనలు చాలా చదివారు. ఆయనకు నీల్స్‌బోర్, జీన్స్, ఐన్‌స్టీన్ రచనలు యిష్టమట. భారతీయ తత్త్వదర్శనాలలో సాంఖ్య వైశేషికాలను శ్రద్ధగా అధ్యయనం చేశారు. ఆధునికులైన శాస్త్రవేత్తల ఆలోచనలకు, మన పూర్వదర్శనాలలోని సిద్ధాంతాలకు ఏలాంటి సారూప్యత ఉందో ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, 'సృష్టి విచారం' అనే సైన్సు గ్రంథం రాశారు. ఈ గ్రంథంలోని 'text' వెంకటప్పయ్యగారి ఆధునిక శాస్త్రపఠనావగాహనని, 'footnotes' ప్రాచీన తత్త్వదర్శన పఠనావగాహనని తెల్లం చేస్తాయి. పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరులోని "ఆంధ్రగీర్వాణ విద్యాపీఠం", 1951లో సృష్టివిచారాన్ని ప్రచురించారు. రచనాకాలం 1948 – 49 కావచ్చు. ఈ గ్రంథంలోనించి 'భూమండలము' అనే భాగం అనుబంధంలో ఉంది.

ఆధునిక సైన్సును అర్థం చేసుకోవడానికి తత్త్వదర్శనాలను చదవటం మొదలుపెడితే, అది 'బ్రహ్మజిజ్ఞాస'లోకి దారితీసింది. అంతకు ముందే గాంధీ మహాత్మునితో 'పరతత్త్వం' గురించి

చర్చిస్తూండేవారు. "సునిశిత హేతువాదమునకును, ఆత్మానుభవమునకు ఆగెడు సిద్ధాంతములు అంగీకృతములు కావలె"ననెడి అభిప్రాయంతో బ్రహ్మం, పరతత్త్వం వంటి "సీరియస్" విషయాలను చర్చిస్తూ "బ్రహ్మవిచారము" రాశారు.

ఉమ్మడి మదరాసు రాష్ట్రం నుండి ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర అవతరణను సమర్థిస్తూ తెలుగులోను, ఆంగ్లంలోను బృహద్వ్యాసం వంటి రెండు చిన్న గ్రంథాలను ప్రచురించగా "వేనకువేలు" అమ్ముడయ్యాయి.

స్వాతంత్ర్య సమరయోధులలో రచనాశక్తిగల పలువురు కారాగారవాసం వలన లభించిన విశ్రాంతికాలంలో రచనా వ్యాసంగం సాగించినట్లే వెంకటప్పయ్య కూడా జైలులో ఉన్నప్పుడు "డచ్చి ప్రజాస్వామికం" అనే గ్రంథాన్ని అనువాదం చేశారు. ఆప్టే నిఘంటువునుండి కొన్ని పదాలను ప్రత్యేకంగా ఏరి అనువాదకులకు ఉపయోగపడుతుందనే తలంపుతో ఇంకొక నిఘంటువు తయారు చేశారు.

హెచ్.జి. వెల్స్ రచించిన ప్రపంచచరిత్రను కొంతవరకు అనువాదం చేసి వదిలిపెట్టారు. వెంకటప్పయ్య స్వీయచరిత్రలో చెప్పని విషయాన్ని ఒకదాన్ని బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి చెబుతున్నారు. వెంకటప్పయ్య జైలులో ఉన్నప్పుడు "ప్రాచీన ఇటాలియా చరిత్ర"ను కూడా అనువాదం చేశారట (ఆంధ్రపత్రిక 1947 డిసెంబరు 31, పుట 16). వెంకటప్పయ్యగారి జైలు సాహిత్యం అచ్చుపడలేదు. అముద్రితంగానే మిగిలిపోయింది.

ఇవిగాక పత్రికలలో అడపాదడపా వ్యాసాలు రాస్తుండేవారు. వాటిలో మూడు వ్యాసాలు అనుబంధంలో చేరాయి.

వీటన్నింటిలోకి ఆయన స్వీయచరిత్ర విలువైనది. స్వీయచరిత్రనంతా స్వోత్కర్షతో నింపలేదు. సమకాలీన రాజకీయ చరిత్రను రికార్డు చేసిపెట్టారు. ఉద్యమకారులతో విభేదించే విషయాలను దాచిపెట్టకుండా రాశారు. ఎవరి విలువనూ తగ్గించలేదు. అలా విలువ తగ్గించే సంఘటనలు పేర్కొనవలసివచ్చినపుడు సంయమనం పాటించారు.

భోగరాజు పట్టాభిసీతారామయ్య వెంకటప్పయ్య పంతులును "కుందనపు మేనిఛాయతో, ఉజ్వలమైన మొగంతో" ఉండేవారని రాశారు. వెంకటప్పయ్య మేనిఛాయ మాత్రమే కుందనపు ఛాయ కాదు, మనసు కూడా బంగారమేనని స్వీయచరిత్ర ఘట్టాలవలన తెలుస్తుంది.

భారత ఉపఖండ స్వాతంత్ర్య చరిత్రలో గుంటూరుకు గుర్తింపుతెచ్చిన కారణాలలో అత్యంత మేలిమి ఖద్దరు ఉత్పత్తిని ప్రోత్సహించిన, అఖిలభారత కాంగ్రెస్ మహాసభ అధ్యక్షుడైన కొండ వెంకటప్పయ్య ఉన్నారు.

సాధారణంగా కనిపిస్తూ అసాధారణవ్యక్తిత్వాన్ని ప్రదర్శించడంలో కొండ వెంకటప్పయ్య గారికి సరిగ్గా సరిపోలతారు సజ్జాజు బాలచందర్‌గారు. అందుకే కొండవారి స్వీయచరిత్రను బాలచందర్‌గారు ప్రచురించడం అసాధారణమేమీకాదు. 'సంస్కృతి" సంస్థ ద్వారా వారు చేపట్టిన కార్యక్రమాలు కూడా అంతే అసాధారణం. వారికి అభినందనలు.

శ్రీ మన్మథ పుష్య బహుళ నవమి — భవదీయ

02-02-2016, గుంటూరు — **మోదుగుల రవికృష్ణ**

*(కొండ వెంకటప్పయ్యగారి 150వ జన్మదినోత్సవం)*

# ప్రథమ భాగము



'దేశభక్త' కొండ వెంకటప్పయ్య

# ప్రస్తావన

లోకమున పుట్టినది మొదలు ఇంతవరకును నా జీవితయాత్ర యెట్లు నడచినదో వివరించుట వలన చదువరుల కేపాటి ప్రయోజనము కలుగును అను విషయము ఆలోచన చేసిన ఎడల నా జీవితములో మార్గదర్శకములగు విశేషములు గానరావు. ఇందువలననే ఆత్మకథ వ్రాయవలెనను సంకల్పము నాకు కలుగలేదు. కాని మిత్రులు పలువురు మాటిమాటికి నా జీవితవృత్తాంతమును వ్రాయవలసినదని నొక్కి చెప్పుటచేత దానిని వ్రాయవలెనని ఇప్పుడు పూనితిని గాని దానికి కావలయు పరికరములు నే నమర్చుకొని యుండలేదు. కొందరు బుద్ధిమంతులగువారు తమ జీవితకాలములో నిత్యము జరుగు విషయములు దినచర్య (Diary)గా వ్రాసి పెట్టుదురు. నాకు అట్టి అభ్యాసము లేకపోయెను. కాని నేనిప్పుడేమి వ్రాసినను నా జ్ఞాపకశక్తి ననుసరించియే. ఈ వృద్ధదశయం దాజ్ఞాపకశక్తియైనను దృఢముగ నుండజాలదు. కాబట్టి నేను వ్రాయునది సంతృప్తికరముగ నుండజాలదని సందియము కలిగినను నా జీవిత చరిత్ర వ్రాయుట నిశ్చితమైనదిగాన నిపుడట్టి లోపములనుగూర్చి యోచించి ప్రయోజన ముండదనుట స్పష్టమే.

సాధారణముగ నెవ్వరి జీవితమైనను మొదటి నుండి తుది వరకు నొక్కరీతిగనే సుఖమునకో, దుఃఖమునకో భాజనముగాదు. సుఖదుఃఖములు రెండును అనుభూతము లగుచుండును. కాని మొత్తమున నీ జీవిత మింతవరకు సుఖప్రదముగ నుండెనా, లేక దుఃఖదాయకముగ నుండెనాయని ఎవ్వరేని నన్ను ప్రశ్నించిన యెడల నిస్సందేహముగ సంతోషకరముగనే యున్నదని చెప్పగలను. సామాన్యముగ నెంత దుస్థితిలో నున్నవారైనను దీర్ఘజీవితులైనవారు సౌఖ్యమే యెక్కువగ ననుభవింతురని నా విశ్వాసము. ఏలననగా ప్రతిదినము నిద్దురతో శరీరక్లేశము తగ్గి ఉదయమున మేల్కాంచునప్పటికి దేహము పుష్టికరముగ తోచినట్లు అప్పటికప్పటికి కలుగు దుఃఖములును పిమ్మటి సుఖానుభవముల చేత మాసిపోవును. దినదినమును నూతనానుభవములు కలుగుచుండుటచే జీవితము నూతనకళలతో నొప్పారు నొక నాటకరంగమువలె నుండును. క్రొత్త యనుభవముల సందడిలో ప్రాత దుఃఖములు మాసిపోవును. ఇంతకును సుఖదుఃఖముల మేరలు చాల వరకు వారివారి మనస్సులనుబట్టి యుండును. ఒకరికి ఎక్కువ సుఖముగ దోచు విషయము మరియొకరికంతగా సుఖప్రదముగ నుండదు. అటులనే ఒకరికి దుఃఖకరముగ నుండునది మరియొకరికి అంతగ దుఃఖము కలిగింపక పోవచ్చును.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Konda+Venkatappaiah+Swiyacharitra](http://kinige.com/book/Konda+Venkatappaiah+Swiyacharitra)**

* * *